రేకుర్తిలో అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

వీణవంక: వనంలోకి అమ్మవార్లను తీసుకెళ్తున్న కోయ పూజారులు

సైదాపూర్: వెన్నంపల్లిలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

హుజూరాబాద్‌టౌన్: నెత్తిన బంగారంతో తల్లుల దర్శనానికి వస్తున్న భక్తులు

రేకుర్తిలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కరీంనగర్‌రూరల్: నెత్తిన బంగారంతో విద్యుత్ ఎస్ఈ గంగాధర్ దంపతులు

జనం నుంచి వనంలోకి

- అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేసిన భక్తులు
- ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర

కమాన్‌చౌరస్తా/కరీంనగర్‌రూరల్/హుజురాబాద్‌టౌన్/జమ్మికుంట/శంకరపట్నం/సైదాపూర్/చొప్పదండి, ఫిబ్రవరి 24: సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా శనివారం సాయంత్రం కోయపూజారులు అమ్మవారిని వనంలోకి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఉద యం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో గద్దెల వద్దకు చేరుకుని అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించారు. ఎత్తు బంగారం తీసు కువచ్చి అమ్మవార్లకు సమర్పించారు. ఒడి బియ్యం, ఎదురు కోళ్లు అప్పగించి అమ్మవా ర్లకు మొక్కులు చెల్లించారు. దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆకునూరి చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి-హరిశంకర్, కొత్తపలి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు పొన్నం అనిల్‌కు మార్ గౌడ్ అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో కార్పొరే టర్లు సుధగోని మాధవీకృష్ణా గౌడ్, ఎదుల్ల రాజశేఖర్, ఆలయ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, ఈవో మారుతి, జూనియర్ అసిస్టెంట్ గుడికాడి శ్రీనివాస్, సిబ్బంది, పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో విద్యుత్ ఎస్ఈ గంగాధర్ దంపతులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకు న్నారు. అమ్మవార్లను మేడారం కోయ పూజారులు కృష్ణ, సమ్మయ్య వన ప్రవేశం చే యించారు. జాతర నిర్వాహకులు మోహన్, అనిల్‌కుమార్, నరేందర్, తిరుపతిగౌడ్, సాగర్, లింగమూర్తి, కిరణ్‌కుమార్, సాయిల శివయ్య ఒగ్గు కళా బృందం, డీఈ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. అలాగే, మండలంలోని నగునూర్, ఇరుకుల్ల, బొమ్మకల్‌లో గల గద్దెల వద్ద భక్తులు అమ్మవార్లను దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నారు. హుజురాబాద్ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద, పెద్దపాపయ్యపల్లిలో అమ్మవార్లను భక్తులు దర్శించుకొని, పూజలు చేశారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవాపూర్, తనగుల, వావిలాల గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మను కోయపూజారులు వన ప్రవేశం చేయించారు. జాతరలో ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ స్వప్న-కోటి, కమిషనర్ ఎండీ అయాజ్, తదితరులు పర్య వేక్షించారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి, సైదాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర ఘనంగా ముగిసింది. వెన్నంపల్లిలో అమ్మ వార్లను మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి దర్శించుకున్నారు. అలాగే, మత్స్యగిరీంద్ర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వీణవంకతో పాటు చల్లూరు, పోతి రెడ్డిపల్లి, కోర్కుళ్, గంగారం గ్రామాల్లో ఉత్సవ కమిటీ చైర్మన్లు పాడి రామకృష్ణారెడ్డి, కర్ర హరిణ్‌రెడ్డి, పరిపాటి గోపాల్‌రెడ్డి, పవన్‌రెడ్డి, గడ్డం కుమార్ ఆధ్వర్యంలో సమ్మక్క-సారల మ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగింది. కేశవపట్నంలో అమ్మవార్లను మహా రాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఏపీ, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించు కున్నారు. సుమారు లక్షా యాభై వేల మంది భక్తులు అమ్మ వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, ఈవో మారుతీరావు తెలిపారు. చొప్పదండితో పాటు రాగంపేట, గుమ్లాపూర్, ఆర్నకొండ గ్రామాలలో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం ముగిసింది. సమ్మక్క-సారలమ్మ బుధ, గురు, శుక్ర వారాల్లో జనావసంలోకి రావడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

శంకరపట్నం: గద్దెల వద్ద అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 24: నగరపాలక సంస్థ పరిధిలోని ఇండ్ల యజమానులు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. మార్చితో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

కిష్టస్వామి బండ్ల జాతర

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 24: ముంజంపల్లిలో శనివారం రుక్మిణీవేణుగోపాల స్వామి బండ్ల జాతరలో భాగంగా బండ్ల (వాహనాలు)తో కిష్టస్వామి గుట్ట చుట్టు ప్రదక్షిణలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి బండ్ల ర్యాలీని పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో అన్ని కుల సంఘాల పెద్దలు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీకి సత్కారం

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24: హుజూరాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్‌జీని శనివారం డివిజన్ మసీద్ ఈద్గా కబ్రస్థాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించారు.

ఇద్దరికి జైలు

రాంనగర్, ఫిబ్రవరి 24: నగరంలో తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 20 మందిని ట్రాఫిక్ పోలీసులు శనివారం కోర్టులో హాజరు పరిచారు. వీరిలో ఇద్దరికి 3 రోజుల జైలు, రూ.4,500 జరిమానా విధించారు. మిగతా 18 మందికి రూ. 29 వేల జరిమానా విధించారు. నగరంలో రోజూ డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ఉంటుందని ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 49 మందికి జైలు శిక్ష పడిందని, శిక్ష పడిన వారి లైసెన్స్ సస్పెండ్ చేయడానికి ఆర్టీఏ కార్యాలయానికి సిఫారసు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

వ్యాపారి మృతికి సంతాపం

జమ్మికుంట, ఫిబ్రవరి 23: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి రావికంటి నర్సింహమూర్తి(59) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతికి రైస్ మిల్లర్లు, కాటన్ మిల్లర్లు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

విద్యానగర్, ఫిబ్రవరి 24: నగరంలోని ఆదర్శనగర్‌లో ఇటీవల ప్రమాదవశాత్తూ 21 గుడిసెలు దగ్ధమైన బాధితులకు మేముసైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దుస్తులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న-శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆధ్వర్యంలో కక్కిరాల సుజన-రమేశ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, రూప్ పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

చిగురుమామిడి, ఫిబ్రవరి 24: మండల కేంద్రం నుంచి హుస్నాబాద్-కరీంనగర్ రహదారిపై పడిన గుంతలను శనివారం ఆర్‌అండ్‌బీ, ధరణి కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పోలీసులు పూడ్చివేశారు. గుంతలను పూడ్చడం పట్ల వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విరాళం అందజేత

వీణవంక, ఫిబ్రవరి 24: బ్రాహ్మణపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు యస్‌టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి శనివారం రూ. 25 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాజుల ప్రసన్న, చిన్నాల ఐలయ్య యాదవ్, నాయకులు కుమార్, అమ్ముల రాజు, మహ్మద్ హకీమ్, శరత్‌రెడ్డి, మండల కొమురయ్య, బినవేన రాజయ్య, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

రెండో విడుత గొర్రెల పంపిణీ చేపట్టాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 24: రెండో విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సందబోయిన ప్రసాద్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి24: లోయర్ మానేరుడ్యాం జలాశయంలో మతిస్థిమితం లేని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఎల్ ఎండీ ఎస్ఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మా నగర్‌కు చెందిన కోడెం నందిని (48) మూడేళ్లుగా మతిస్థిమితం కోల్పోయి చికిత్స పొందుతున్నది. ఈ క్రమంలో పలు సార్లు ఆత్మహత్యా యత్నం చేసింది. ఈనెల 22న మధ్యాహ్నం డ్యాం వద్దకు వెళ్లి దూకి ఆత్మహత్య చేసుకోగా శనివారం కూల్లినస్థితిలో మృతదేహం లభ్యమైంది. నందిని భర్త రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంత్ రవిదాసు జయంతి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 24: సామాజిక రుగ్మతలను తొలగించి నవసమాజం నిర్మాణానికి కృషి చేసిన సంత్ రవిదాసు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ కోరారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం సంత్ రవిదాసు జయంతి వేడుకలు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449. NT-536

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

పాస్‌పోర్ట్ పోయినది

★బుక్క సతీష్ S/o. కిషన్ ఇంటి నెం. 6-57, గ్రా॥ అడ్డబోరుతండా, రుద్రంగి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా నాయిక్క పాస్‌పోర్ట్ నెం. Y6573591 గలది. అడ్డబోరుతండా నుండి వీర్నపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ సెల్: 7893297439. NTK-317478

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

CHANGE OF NAME

★I, PADIGELA SOUJANYA, W/o. Padigela Shankar Reddy, R/o. 2-84/2, Gullapeta, Jagityal, TS. Changed after Divorced My Name as KONGARI SOUJANYA, D/o. Konagari Mohan Reddy. NT-311953

★I, MANDA DHANA LAXMI, R/o. 7-73/3, Allipur, Raikal, Jagityal, TS. Changed My Name as MANDA PADMA, W/o. Manda Laxma Reddy. NT-311953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/-
ప్రతి అదనపు లైన్ 50/-
3+1
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నాగార్జున డెయిరీ ఎండీకి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రభాకర్‌రావు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24: హుజూరాబాద్‌లోని నాగార్జున మిల్క్ ప్రోడక్ట్ డెయిరీ ఎండీ పుల్లూరి ప్రభాకర్‌రావును ఎక్సలెన్స్ ఇన్ డెయిరీ ఇండస్ట్రి కేటగిరిలో హైదరాబాద్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు-2024కు స్విఫ్ట్ ఎన్ఎల్ సంస్థ ఎంపిక చేసింది. కాగా, ప్రభాకర్‌రావును అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మేడారం జాతరకు 8 వేల మంది భక్తుల తరలింపు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24: మేడారం జాతరకు హుజూరాబాద్ డిపో నుంచి 8వేల మంది భక్తులను తరలించినట్లు డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ శనివారం తెలిపారు. ఈనెల 20 నుంచి మేడారం జాతర కోసం హుజూరాబాద్ డిపో ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి భక్తులను తరలించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు సుమారు 200 ట్రిప్పుల ద్వారా 8000 మందికి పైగా భక్తులను మేడారం తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

భూమయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వీణవంక, ఫిబ్రవరి 24: రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాడ మధుసూదన్‌రెడ్డి, అజ్జు ఇటీవల మృతిచెందారు. బాధి త కుటుంబసభ్యులను శనివా రం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. అలాగే, ఎంపీటీసీ ఒడ్డెపెల్లి లక్ష్మి భర్త భూమయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. అజ్జు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాడి సాయినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, అడిగొప్పుల సత్యనారాయణ, నాయకులు పోతుల సురేశ్, అంబాల మధు నయ్య, చింతల సుమన్, గెల్లు కొమురయ్య, తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో 'లక్షమల్లె తులస్యార్చన'

జమ్మికుంట, ఫిబ్రవరి 23: పట్టణంలోని పద్మావతీగోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో షోడశ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం వేద బ్రాహ్మణులు హరికృష్ణమాచార్యులు, వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు లక్షమల్లె తులస్యార్చన నిర్వహించారు. అంతకుముందు సుప్రభాత సేవ, ఆరాధన, సేవాకాలం, పూర్ణాహుతి చేశారు. మధ్యాహ్నం రథాంగ హోమం, బలిహరణం, ప్రథమ హారతి, స్వామివారికి మొక్కులు చెల్లించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిసాయి. భక్తుల కోసం ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా, సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24: హుజూరాబాద్ బస్టాండ్‌లో ఓ ప్రయాణికురాలు సెల్ ఫోన్, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డులు పోగొట్టుకుంది. ఓ ప్రయాణికుడు గమనించి వాటిని ఆర్టీసీ అధికారి త్రి ఎస్ఎస్ రాణికి అప్పగించాడు. కాగా, కోతిరాంపూర్‌కు చెందిన పొలిశెట్టి సంతోషి వచ్చి తన ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ పోయిందని బస్టాండ్‌లో సంప్రదించగా, వివరాలు సేకరించి అప్పగించారు. ఆర్టీసీ సిబ్బందికి సంతోషి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అకౌంటెంట్ నాగరాజు, ఏడీసీలు జీఎస్ రెడ్డి, ఎన్ఆర్ కుమార్, టీఎస్ సింగ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

- గోవిందనామ స్మరణతో పులకించిన సింగాపురం
- కల్యాణోత్సవానికి హాజరైన వొడితల వంశస్థులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: సింగాపురంలోని పద్మా గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు శనివారం స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వొడితల కుటుంబ సభ్యులు స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి ఆలయ చైర్మన్, మాజీ ఎంపీ కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు-సరోజినీ దేవి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్-డాక్టర్ శమిత దంపతులు, వొడితల కిషన్ రావు, శ్రీనివాస రావు, డాక్టర్ పవన్ కుమార్, కౌశిక్, ప్రణవ్‌బాబు, ఇంద్రనీల్ దంపతులు హాజరయ్యారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అలాగే, ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన రథంపై ఉంచి ఊరేగించారు. భక్తులు రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు.

ఘనంగా పౌర్ణమి జాతర

దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఆలయంలో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

శంకరపట్నం, ఫిబ్రవరి 16: పౌర్ణమి జాతర సందర్భంగా కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచే క్యూ లైన్లలో బారులు తీరారు. స్వామి వారిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. మహిళలు గండ దీపం వెలిగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుజాత

విద్యానగర్, ఫిబ్రవరి 24: ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు అయ్యేలా సిబ్బంది ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ వై ద్యులతో శనివారం ఆమె జూమ్ మీ టింగ్ నిర్వహించారు. ఈ సందర్భం గా డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత మాట్లాడుతూ, జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చే యాలని సూచించారు వందశాతం గర్భిణుల వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ కాన్పు లు అయ్యేలా ప్రోత్సహించాలన్నారు అన్ని ఆరోగ్య కార్యక్రమాలు ఆన్లైన్ లో నమోదు చేసి ఉండాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడానికి సిబ్బందిని గుర్తించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో డీఐవో డాక్టర్ సాజిదా అతహరి, పీ వో డాక్టర్ సన జవేరియా, డెమో సీహెచ్ రంగా రెడ్డి, డీపీవో రవీందర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఆపరేటర్ సస్పెన్షన్

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 24: వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడం లేదనే కారణంతో కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చీటి కార్తీక్‌ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు కరీంనగర్ టౌన్ డీఈ రాజం (అపరేషన్) శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం రాత్రి 11 గంటలకు వ్యవసాయ బావులకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా, ఆపరేటర్ కార్తీక్ కరెంట్ ఇవ్వలేదని రైతులు శనివారం ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన అనంతరం కార్తీక్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వైభవంగా వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మంగళ హారతి ఇస్తున్న మహిళలు

శంకరపట్నం, ఫిబ్రవరి 24: మొలంగూర్‌లోని వీరభద్రస్వామి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. అర్చకుడు గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేయగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఇంట్లో గ్యాస్ లీకై మంటలు

శంకరపట్నం, ఫిబ్రవరి 24: కన్నాపూర్ గ్రామంలో ఓ ఇంట్లో వంట గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కన్నాపూర్‌కు చెందిన దాసారపు రాధ కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టింది. గ్రామంలో నివాసం ఉండే తన తల్లి దేవునూరి పోచమ్మ ఇంట్లో వంట సామగ్రి పెట్టుకొని ఇక్కడ వంట చేసుకుంటున్నది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం రాధ గ్యాస్ స్టాపై వంట చేస్తుండగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే సిలిండర్ బయట పడేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఇంట్లో దాచిన రూ.10 వేల నగదుతో పాటు విలువైన వస్తువులు కాలి బూడిద అయ్యాయి. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లిందని, నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

'సాన్వి'లో ఫేర్‌వెల్ హంగామా

రాజేశ్‌ను సత్కరిస్తున్న కరస్పాండెంట్, డైరెక్టర్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 24: రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శనివారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలంగాణ సెక్రెటరియట్ సెక్షన్ ఆఫీసర్ రెండ్ల రాజేశ్, కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, డైరెక్టర్ సిరిపురం ప్రసాద్ విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శనం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.